మరో ప్రేమకథ



భూపతి జానసుందర్

కంపెనీ ఆవరణలో హెచ్. ఎమ్. టి. బస్సులు వరుసగా నిలిచి వున్నాయి. ఛాదర్‌ఘాట్ వేపు వెళ్ళే బస్సులో ఎక్కి కూర్చున్నాను.

మరో ఐదు నిముషాలలో బస్సు వర్కర్లతో నిండిపోయింది. బస్సులో కూర్చున్న వారంతా నావేపు 'ఎవరీ క్రొత్త మనిషి' అనే భావంతో కాబోలు వింతగా చూస్తున్నారు.

మా బస్సు సనత్ నగర్ రోడ్డు మీదుగా దూసుకు పోతోంది. ఫ్యాక్టరీ గొట్టాల్లో నుంచి వస్తున్న పొగ, సంధ్య కాంతులు కలసి ఆ ప్రాంత మంతా నీరు కావి గమ్మినట్లుంది. నాచూపు హఠాత్తుగా నా ముందు సీటులో కూర్చుని వున్న అమ్మాయిపై పడింది. ఆమె యేడుస్తోంది! ఎవరికీ కనిపించకుండా ముఖానికి పమిట కొంగు చాటుచేసుకొని గుంభనంగా యేడుస్తోంది. ఆటవిడుపు వేళ కలిగే ఆనందంలో బస్సులోని జనమీమె ఉనికిని గమనించినట్లు లేదు. దీక్షగా ఆమెవేపు చూశాను. చాలా చిన్న వయసు. హాయిగా చదువుకోవలసిన వయసులో పొట్ట చేతబట్టుకొని వుద్యోగంలో చేరినట్టుంది! పాపం ఆఫీసులో చీవాట్లు తిన్నదేమో, అభిమానంతో యేడుస్తోంది. అంతకంటే యింకేం చేయగలదు?

రెసిడెన్సీ సర్కిల్లో ఆమె దిగిపోతున్నప్పుడు ఆమెను పరీక్షించి చూశాను. ఆకర్షణీయమైన ముఖం. నేనుండటం ఆమెకు కూడా క్రొత్తగా తోచిందేమో, రెండు మూడుసార్లు వెనుదిరిగి చూచి దిగిపోయింది.

ఛాదర్‌ఘాట్ వద్ద బస్సు దిగాను 'రోజ్' ఫ్యాన్సీ స్టోరులో నానిగాడికి బిస్కెట్ పాకెట్ కొని యింటికి బయలుదేరాను. వీధి మలుపు తిరగగానే వాకిట్లో నిలబడివున్న వదిన, నానిగాడు కనిపించారు. హుషారుగా అడుగులువేస్తూ యింటిని సమీపించాను.

"మీ బాబాయి వాలకం చూస్తుంటే వుద్యోగాన్ని భుజాన వేసుకొస్తున్నట్టుందిరా నానీ" అంది వదిన నన్నుచూచి నవ్వుతూ. నిజంగా నా భుజంమీద యేదో వుందని వెదకటం ప్రారంభించాడు వాడు. నేను ఫక్కున నవ్వి వాడికి బిస్కెట్ పాకెట్ అందించాను.

"ఏమయిందిరా?" అంటూ ప్రశ్నించాడు అన్నయ్య, నేను యింట్లోకి వెళ్ళగా నే. అపాయింట్‌మెంట్ ఆర్డరు చూపించి జరిగినదంతా వివరించాను.

"గుడ్" అన్నాడు అన్నయ్య.

"ఎలాగైతేనేం, వుద్యోగస్తుడి వయ్యావోయ్!" అన్నది వదిన మా సంభాషణ అంతా శ్రద్ధగా విన్నమీదట. నేను సిగ్గుతో తల దించుకున్నాను.

"ఐదింటికే లేచావేం?" వంటింట్లోకి వస్తూనే అడిగింది వదిన.

"మొదటిరోజు గదూ! ఆలస్యం కాకూడదు." అన్నాను కాఫీ కలుపుకుంటూ.

"మొదటిరోజయితే మాత్రం — కొత్త బిచ్చగాడిలాగా మరీ ఐదింటికే తయారవ్వాలా యేమిటి? కాఫీ నేను పెట్టివ్వనూ!"

"ఐదింటికే నిన్ను లేపడమెందుకనీ..." అంటూ నసిగాను.

"అబ్బే... నీలో వుద్యోగస్తుడి లక్షణాలు బొత్తిగా లేవోయ్! మీ అన్నయ్యాచూడూ — దర్జాగా ఎనిమిదింటికి లేస్తాడు."

"రేపటినుండి నేనుకూడా అలాగే లేస్తాలే!" అన్నాను నవ్వుతూ.

"ఆలాగేం! బిందెడు చన్నీళ్ళు కుమ్మరిస్తాను ముఖంమీద."

ఇద్దరం పెద్దగా నవ్వుకున్నాము. ఈ హడావిడికి అన్నయ్య కళ్ళుతెరిచి చూచి మళ్ళీ ముసుగు తన్నిపడుకున్నాడు. వదిన టిఫిన్ తయారుచేసి చిన్నకారియర్లో పెట్టియిచ్చింది.

"ఇదెందుకూ!" అన్నాను ఆశ్చర్యంగా.

"షోకులు చెయ్యకు, నువ్వు వెళ్ళేది ఆఫీసుకు. కాలేజీకికాదు."

మాట్లాడకుండా టిఫిన్ కారియర్ చేత బట్టుకొని బయలుదేరాను. ఎవరైనా చూస్తే రేమోనని చచ్చేంత సిగ్గుగావుంది. సరిగ్గా తొమ్మిదింటికి కంపెనీ బస్సు శాంతిభవన్ సర్కిల్లో ఆగింది. అందులో ఎక్కి కూర్చు న్నాను. రెసిడెన్సీ వచ్చేసరికి నా కళ్ళు ఆత్రంగా వెదకసాగాయి ఆ అమ్మాయికోసం. నా ఆశ ఫలించింది. ఆమె బస్సులోనికి ఎక్కి అలవాటు ప్రకారం నన్నోమారు వింతగా చూచి తన సీట్లో కూర్చుంది. అబ్బా! ఎంత విశాల మైన కళ్ళు! కనురెప్పలను కాటుకతో గీచి నయనాలను మరీ విశాలం చేసింది. ఆమె రాగానే నాకు బస్సు నిండిపోయినట్లని పించింది.

"మధుసూదనరావు మీరేనా సార్!" వాకిట్లోనే నిలేసి అడిగాడు ప్యూన్.

"అవును."

"అయ్యగారు పిలుస్తున్నారు."

టిఫిన్ కారియర్ ఎక్కడ దాచాలో తెలియక కాసేపు తచ్చాట్లాడి చివరకు ప్యూన్ చేతిలోనే దానిని కుక్కి లోపలికెళ్ళాను.

"గుడ్ మార్నింగ్ సార్!"

"గుడ్‌మార్నింగ్, మధూ! లెటర్ డిక్టేట్ చేస్తాను వ్రాసుకో." అన్నారు ఆఫీసరుగారు యేదో వుత్తరం చదువుతూ. నేను 'పరికరాల' కోసం తడుముకోసాగాను. ఆయన నా అవస్థ కనిపెట్టి, "ప్రక్కగదిలో షార్టుహాండ్ పుస్తకమూ, పెన్సిలూ వుంటాయి తెచ్చుకో" అన్నారు.

స్టెనో అనే సైన్‌బోర్డున్న టేబిలు మీద నుండి షార్ట్‌హాండ్ బుక్కూ, పెన్సిలూ తీసుకొని తిరిగి వచ్చాను. ఆయన డిక్టేట్ చేస్తున్నారు. నా చేతులు వొణకుతున్నాయి. ఎలాగో అయిందనిపించాను.

"టైప్‌చేసి తీసుకురా." అన్నారాయన.

స్టెనో గదిలోకి వెళ్ళాను. డ్రాయరుతీసి తెల్లకాగితాలూ, కార్బన్ పేపర్లూ టైప్ రైటర్‌కి బిగించి షార్ట్‌హాండ్‌లో వ్రాసిన మాటల్ని టైపుచేశాను. తప్పులు కాస్త అధికంగానే వున్నట్లున్నాయి. భయపడుతూ ఆ కాగితాల్ని ఆఫీసరుగారికి అందించాను. ఆయన దానిని చదివి "గుడ్! అలవాటయితే తప్పులు దొర్లవు" అని పెన్సిలుతో తప్పుల్ని దిద్దారు. తర్వాత టేబిల్‌మీదున్న బెల్ నొక్కి ప్యూన్‌చేత హెడ్‌క్లర్క్‌ని పిలిపించారు.

"చూడండి శేషాద్రిగారూ! ఇతడే మధుసూదనరావు. క్రొత్తవాడు గనుక యీ ఆఫీసు అనుపానులేవీ తెలియవు. దగ్గరుండి అన్నీ నేర్పండి." అని చెప్పారాయన హెడ్ క్లర్క్‌తో.

"అలాగేసార్!" అని నన్ను తన గదిలోనికి తీసుకువెళ్ళారు శేషాద్రిగారు. కూర్చోమని చెప్పి నేను చెయ్యవలసిన పనులను వివరించ సాగారు నేను శ్రద్ధగా ఆలకిస్తున్నాను. ఇంతలో నేను టైపుచేసిన కాగితాలను తెచ్చి బల్లమీద పెట్టి వెళ్ళిపోయాడు ప్యూను. శేషాద్రిగారు ఆ వుత్తరాన్ని చదివి 'డిస్పా చింగ్' సెక్షన్లో యిచ్చిరమ్మని నాతో చెప్పారు. ఆ కాగితాల్ని చేతబట్టుకొని మెయిన్ ఆఫీసు లోకి వచ్చాను. 'డిస్పాచ్' అని వ్రాసివున్న టేబిల్ వద్దకు వెళ్ళాను. ఆశ్చర్యం! 'ఆమె' ఆ టేబిల్ వెనుకనున్న కుర్చీలో కూర్చుని వుంది. నన్ను చూడగానే గాభరాగా లేచి నిలుచుని తర్వాత అలా చెయ్యకూడదనే విషయం జ్ఞప్తికి వచ్చిందేమో, మళ్ళీ కూర్చుంది.

"ఇవి డిస్పాచ్ కివ్వమన్నారు."

"మీరు ..."

"స్టెనో. క్రొత్తగా చేరాను."

"అలాగే!" అని తన పనిలో నిమగ్నమై పోయింది. కాసేపు నిలబడి తర్వాత మిగిలిన జనమంతా నన్ను వింత మృగంలా చూస్తుండ టంచేత వెనుదిరిగి వచ్చేశాను.

"ఆఫీసరు పిలుస్తున్నారు వెళ్ళండి." అని చెప్పాడు హెడ్‌క్లర్క్.

ఆఫీసరుగారి గదిలో ఒక పొడవుపాటి వ్యక్తి నిలబడి వున్నాడు. ఎర్రగా బడితెలాగు న్నాడతడు. కాని పాపం ముఖంలో ప్రేతకళ నాట్యం చేస్తోంది. ముక్కు పొడవుగా వుండి కొన క్రిందకి వంగి గ్రద్ద ముక్కులా వుంది.

"మిష్టర్ పాండే! మీట్ మిష్టర్‌మధు." అంటూ నన్నతడికి పరిచయం చేశారాయన. నే నతడితో కరచాలనం చేశాను.

"మధూ! ఇతడిక్కడ స్టెనోగావుండే వాడు. ప్రమోషన్ మీద బెంగుళూరు వెళ్తున్నాడు. ఇప్పుడు నువ్వతడి స్థానంలో పని చెయ్యాలన్న మాట. వెళ్ళి బ్రీఫింగ్ తీసుకో"మని చెప్పారు ఆఫీసరుగారు.

పాండేకి ఎదురుగా కూర్చున్నాను. అతగాడు హిందీలో, మధ్యమధ్య గోరాజీ యింగ్లీషు లోనూ వసపిట్టలాగా వాగేస్తున్నాడు. నేనాతడి గ్రద్దముక్కుకేసి చూస్తూ కూర్చున్నాను.

ఆఫీసులో నా స్థానమేమిటో తెలుసుకునేం దుకు దాదాపు వారంరోజులు పట్టింది. మా ఆఫీసరు నన్ను చాలా వాత్సల్యంగా చూసే వారు. శేషాద్రిగారు సరేసరి. వారిదికూడా మా గుంటూరు ప్రాంతం కావడంచేత ఆయన్ని నేను పితృసమానుడిగా గౌరవించడం వలన ఆయన నన్నెంతో అభిమానించేవాడు. మొత్తం మీద చాలా తక్కువ వ్యవధిలోనే నాకు ఒక ప్రత్యేకస్థానం లభించింది.

"మధూ! రేపు ఆదివారం నువ్వు ఆఫీసుకు రావాల్సి వుంటుంది. నేనూ వస్తున్నాననుకో! ఈ నెలాఖరులో యిన్స్పెక్ష నుంది. పనేమో చాలా పెండింగులో వుంది." అన్నారు శేషాద్రిగారు నా టేబిలువద్దకు వచ్చి.

"అలాగే సార్!" అన్నాను వినయంగా.

"మా యిల్లు దగ్గరేగనుక నాకేమీ యిబ్బందిలేదు. ఎటొచ్చీ నీకే యిబ్బంది. మన కంపెనీ వాన్ వస్తుంది. అందులో వచ్చెయ్. అన్నట్లు డిస్పాచ్ క్లర్క్ మాలతి కూడా వస్తుంది. నీతోపాటు తీసుకురా."

"తప్పకుండా సార్!" అన్నాను సంతో షంగా. ఆమె యింటి అడ్రసు కాగితంమీద వ్రాసి యిచ్చారాయన.

మరునాడు వుదయం ఏడింటికే ట్రిమ్‌గా తయారై శాంతిభవన్ కెళ్ళాను. మా వాన్ కనిపించలేదు. పేపరుకొని తిరగేస్తూ, హోటల్లో కూర్చున్నాను. మరో అరగంట తర్వాత వాన్ వచ్చింది. డ్రైవరులో మాలతి యింటి అడ్రసు చెప్పి అక్కడికి వెళ్ళమన్నాను. రెసిడెన్సీ సర్కిల్లోనే మాలతి కనిపించింది. ఆమె ఎక్కగానే వాన్ బయలుదేరింది. ఇన్ని రోజుల తర్వాత ఆమెతో ఏకాంతంగా మాట్లాడే అవకాశం చిక్కినందుకు సంతోషంగా వుంది.

"మీరు రావడం ఆలస్యమౌతుందేమో ననుకున్నాను." అన్నాను నేను సంభాషణకు వుపక్రమిస్తూ.

"నేనూ అలాగే అనుకున్నాను."

"నేనైతే ఏడింటికే బయలుదేరాను. వాన్

త్వరలో

చిదంబర రహస్యం

మహామునులకోపం

—ధర్మపథం—

బులుసు వేంకటరమణయ్య

మహామునులు అనుగ్రహిస్తే ఆకాశానికి ఎక్కిస్తారు. కోపం వస్తే పాతాళానికి అణచి వేస్తారు. అణచి వెయ్యడమే కాదు. సర్వనాశం చేస్తారు. వారు శపించడంలోనూ, అనుగ్రహించడంలోనూ సమర్థులు. వారి తపశ్శక్తి అమోఘమైనది.

అట్టి మహామునుల్లో విశ్వామిత్రుడు ప్రసిద్ధుడు. తొలుత క్షత్రియుడైనా క్షాత్ర బలంకంటె తపోబలమె గొప్పదని గ్రహించి, పట్టుదలతో తపస్సు చేసి, మహామునిత్వాన్ని సాధించిన ఘనుడు.

సృష్టికి ప్రతిసృష్టి చేసిన అసాధ్యుడు.

అతనిపేరు చాలా విచిత్రంగా కనబడుతుంది. కాస్త చదువుకున్న వాళ్లంతా 'విశ్వ + అమిత్ర' అని విడదీసి, లోకానికి శత్రువు అని అనుకోసాగారు.

వ్యాకరణం వ్రాసిన చాలామంది అలాగే అర్థం చేసుకుని--సవర్ణదీర్ఘసంధినే విధించినారు.

ఇది మహామునిని అవమానించడంకాదూ? మహాముని లోకానికి శత్రువు అని అనుకోవడం అన్యాయం.

ఈ సంగతి తెలిసి విశ్వామిత్రుడు చాలా కోపించి వ్యాకర్తల దగ్గరికి వెళ్లి తన పేరు ఎలా సాధించారో అడిగారు. వారు సవర్ణదీర్ఘసంధినే తెలిపారు.

ఆ మహాముని మండిపడి 'నేను లోకానికి శత్రువునా? ఇలా అనుకునే మీ వ్యాకరణాలు నశించుగాక!' అని శపించాడు.

ఆ వ్యాకర్తలలో పాణిని లేదు. మహాముని అతనిదగ్గరకు వెళ్లి 'నా రూపం ఎలా సాధించావు?' అని అడిగాడు.

'విశ్వ+మిత్ర'అనే పదాలనీ, మిత్ర శబ్దం ప్రక్క ఉన్నపుడు 'విశ్వ' విశ్వాగా మారుతుందనీ పాణిని అన్నాడు. అందుకని ఆయన ప్రత్యేకంగా 'మిత్రే చర్షౌ' అని సూత్రాన్నే చెప్పాడు.

విశ్వామిత్రుడు చాలా సంతోషించాడు. ''సరే! నీ వ్యాకరణమే స్థిరంగా ఉంటుంది'' అని ఆయన అనుగ్రహించాడు.

ఇప్పుడు సంస్కృతంలో పాణినీయ వ్యాకరణమే నిలిచింది. దాన్నే అందరూ చదువుతారు.

మరో ప్రేమకథ

రావడమే ఆలస్యమయింది.'' ఆమె మాట్లాడలేదు.

''పాపం ఒక హాలిడే పాడయింది మీకు.''

''మీకు మాత్రం?''

''నాకు అన్నిరోజులూ ఒకటేలెండి.''

''నాకూ అంతే.''

''అయితే యిద్దరం ఒకటేనన్నమాట !'' అన్నాను పెద్దగా నవ్వుతూ. ఆమె చురుగ్గా నావేపు చూసింది.

''నా వుద్దేశ్యం ... ''

''సాయంకాలం వరకూ పని వుంటుందా?'' నా మాటల్ని మధ్యలోనే ఖండిస్తూ అడిగింది.

''ఏమో తెలియదు. మీకు అర్జంటు పనులేమైనా వున్నాయా?''

''లేవు.'' క్లుప్తంగా జవాబు చెప్పి వెంట తెచ్చుకున్న ఆ పత్రికలోకి ముఖం దూర్చేసింది. నాకు అభిమానంతో ముఖం ఎర్రనయింది. ఏమిటీ యీావిడ వుద్దేశ్యం? ఎదురుగా మనిషి కూర్చుని వాగుతుంటే లక్ష్యపెట్టకుండా అలా పుస్తకం చదువుతూ కూర్చుంటుందేం? పొగరుమోతులాగే వుంది. ఆఫీసు వచ్చేవరకూ మాట్లాడించ లేదు. మేము వెళ్లేసరికి శేషాద్రిగారు ఆఫీసు తెరిచి వున్నారు. వెంటనే పని ప్రారంభించాము.

''ఏరోజు పని ఆ రోజే చేసుకుపోతుంటే యీా అగచాట్లెందుకు పడతాం? నెలంతా నిద్రపోతూ గడపడం, నెలాఖరున పెండింగు పడిపోయిన పనిని చూచి గుండెలు బాదుకోవడం. ఇలాగయితే యెలా కుదురుతుంది ?'' అంటూ శేషాద్రిగారు మెత్తగా చీవాట్లు పెడుతున్నారు మాలతికి. ఆమె ముఖం ముడుచుకుంది. నాకు మహాసంబరంగా వుంది. ఆమెనింకా వుడికించాలనిపించింది గాని నాకై నేనేమైనా అంటే శేషాద్రిగారు తప్పుగా భావిస్తారన్న భయంచేత మాట్లాడకుండా వూరుకున్నాను. మధ్యాహ్నానికి నా పని పూర్తయింది.

''బాబూ, నేను యింటికి వెళ్లి వస్తాను. మీరు భోంచెయ్యండి. నీ పెండింగ్ జాబ్ పూర్తయింది గనుక మాలతికి కాస్త సాయం చెయ్యి. ఈరోజు పూర్తిచెయకుంటే రేపామె చేతికి మెమో రావడం ఖాయం'' అన్నారు, శేషాద్రిగారు.

''అలాగేనండీ! మీరు నెమ్మదిగా నే రావచ్చు తొందరేమిలేదు.'' అన్నాను లోలోన సంతోషిస్తూ. ఆయన వెళ్లిపోయారు.

''భోంచేద్దాం పదండి.''

''నేను రాను, మీరు వెళ్లండి.''

''భోంచెయ్యకపోతే నీరసం వస్తుంది — రండి''

ఆమె చివాలున తలెత్తింది. కళ్లు అశ్రుపూరితాలై వున్నాయి. నేను కరిగిపోయాను.

''ఆయన మాటలు పట్టించుకోకండి. పెద్దవాడుగదూ !''

''రండి ... ... ''

''రండి భోంచేసివద్దాం.''

''దయచేసి మీరు వెళ్లిరండి.''

''మీరు వస్తుంటారా ?''

''ఫర్వాలేదు నా కలవాటే.''

ఇక లాభం లేదనుకొని ప్యూన్ని పిలిచి కారియర్ ఆఫీసులోకే తెప్పించాను. మంచి నీళ్ల కూజా, రెండు గ్లాసులు అక్కడ పెట్టి వెళ్లిపోయాడు.

''భోంచేద్దాం రండి.''

''నాకక్కర్లేదని చెప్పాను గదండీ !''

''నాకాకలి వేస్తోంది.''

''మీరు భోంచెయ్యండి.''

''మీరు తినకపోతే నేనూ తినను.'' భీష్మించుకు కూర్చున్నాను.

''బాగుంది, నేను తినకపోతే మీకేం ?''.

''జాలి''

''నామీద జాలి ప్రదర్శించే వాళ్లంటే నాకసహ్యం.''

''నేనంటే మీ కసహ్యమా !''

"... ..."

"ఏంచేశానని ?"

"మీరంటే అసహ్యమని కాదు ... మీరు నా మీద జాలిపడటం నాకిష్టంలేదు."

"సరే—లెంపలు వాయించు కుంటున్నాను. ఈ అన్నం కుక్కకు పారేసివస్తాను." అని విసురుగా వెళ్లబోయాను.

"ఆగండి-రండి భోంచేద్దాం."

ఆగిపోయి ఆమె కళ్లల్లోనికి అనుమానంగా చూశాను.

"అక్కర్లేదన్నారుగా !"

"అంటే మీరూరుకొనడంలేదుగా !"

"అయితే నా మీద జాలివేసి భోంచేస్తా రన్నమాట !"

ఆమె నావైపు చూచి చిన్నగా నవ్వింది.

"క్షమించండి. చిరాకుగా వుంది మనస్సు" అంటూ క్షమాపణ కోరింది.

"ఆ విషయం నాకూ తెలుసునను కోండి..." అంటూ కారియర్ విప్పాను. ఆమె మా యిద్దరికీ వడ్డించింది. హుషారుగా భోంచేయసాగాను.

"ఇదొక అపూర్వమైన అనుభూతి కదూ!" అన్నాను నేను.

"ఏదీ!" ఆశ్చర్యంగా అడిగిందామె.

"మనిద్దరం ... యిలా కలిసి భోంచెయ్యడం."

"అలాగా!" కళ్లు గుండ్రంగా త్రిప్పుతూ అంది మాలతి.

"కాదా?"

"ఏమోమరి."

"నిజంగా అపూర్వమే. లేకుంటే మనిద్దరం..."

"అప్పడం వేసుకుంటారా ?"

"మధ్యలో అప్పడాల గొడవెందుకులెండి." విసుక్కున్నాను నా మాటకు అడ్డు చెప్పి నందుకు.

"ఏమండీ !"

"ఆఁ !"

"నేనంటే మీకు జాలెందుకు ?"

"జాలికాదు...నిజం చెప్పమంటారా?"

"చెప్పండీ" అంది నవ్వుతూ.

"మీరు గమనించారో లేదో, మిమ్మల్ని మొదటిసారి బస్సులో యేడుస్తుండగా చూశాను."

ఆమె ఫక్కున నవ్వింది.

"బాగుంది అప్పుడే తిరిందా మీకు?"

"పరిహాసం కాదు. నిజంగా నేనప్పుడే మిమ్మల్ని చూశాను. మీకు గుర్తుందో లేదో..."

ఆమె బరువుగా ముఖం దించుకుంది.

"తప్పుగా మాట్లాడానా?"

"లేదు."

"మాలతీ! ఒక్కొక్కర్ని కలుసుకున్న ఘడియ అటువంటిదేమో, మిమ్మల్ని అలా చూచిన క్షణంనుండీ మీరంటే నాకు జాలి... కాదు, అంతకంటే లోతైన అనుబంధం యేర్పడింది. మీ కభ్యంతరం లేకుంటే మీ గుండెల్లో దాగిన బాధను నాతో చెప్పండి. నేనూ భాగం పంచుకుంటాను."

"మీరా భారాన్ని మోయలేరు."

"ప్రమాణం చేస్తున్నాను. నేను మోయ గలను."

ఆమె కన్నీళ్లు తుడుచుకుంది.

"నా కష్టసుఖాలు విచారించేవారితో నా మనోవ్యధను వెళ్లబోసుకునేందుకు నాకేం అభ్యంతరం లేదు. కాని అందువలన ప్రయోజనం శూన్యం. అంతా విని జాలి పడడం తప్ప అంతకు మించి మీరు చెయ్యగలిగినదేమీ వుండదు. ఆమ్మాతానికి గతాన్ని తవ్వుకొని బాధపడడమెందుకు? ఆ విషయాన్ని వదిలెయ్యండి." అంది విషాదంగా నవ్వుతూ.

"మీ కభ్యంతరమైతే చెప్పొద్దులెండి." అన్నాను నిష్ఠూరంగా.

"అభ్యంతరంగాదు, అనవసరమని నా వుద్దేశ్యం. సరే — మీకంత కుతూహలంగా వుంటే చెబుతా వినండి. మా అమ్మ బ్రతికి వుండగా గారాబంగా పెరిగాను. అమ్మ చని పోవడంతో నాకు దుర్దినాలు మొదలయ్యాయి. నాన్న రెండోపెళ్లి చేసుకున్నాడు. సవతి తల్లి అజమాయిషీలో అన్ని కోరికలూ చంపుకొని నిరాశా జీవనానికలవడ్డాను. నా తోడివా రంతా హాయిగా కాలేజీలలో చదువు కుంటున్నారు. నాకా అదృష్టంలేదు. స్కూల్ ఫైనల్‌తో చదువుకు స్వస్తి చెప్పి పొట్ట గడుపుకొనేం దుకు ఉద్యోగంలో చేరాను. వ్యక్తితో సంపా దించుకుంటున్నా స్వప్రయోజనానికి పైసా ఖర్చు పెట్టకోగలిగే స్వాతంత్ర్యం నాకు లేదు. పైగా నామీద ఘోరమైన నీలాప నిందలు మోపడం, నాన్నచేత ఎముకలు విరగకొట్టిం చడం పిన్నికి సరదా. అమ్మ హాస్పిటల్‌లో తల పెట్టుకొని ఏడ్చేందుకు అమ్మ లేదు. నాన్న నాకా చనువివ్వడు. పాపం నా దీనావస్థకు మా యిరుగు పొరుగు వారంతా జాలి ప్రదర్శి స్తారు. కాని విచిత్రమేమిటంటే — నీలాప నిందలు మోపి వాటికి అధిక ప్రచారాన్నివ్వడా నికి యీ అమ్మలక్కలు మా పిన్ని కెంతో సాయం చేస్తారు. అందుకే నా మీద జాలి ప్రదర్శించే వాళ్లంటే నా కసహ్యం. ఎవర్నీ నమ్మకూడదనే నమ్మకం పెంచుకున్నాను. నాకు తారసపడిన ప్రతివ్యక్తీ నా నమ్మకానికి పటుత్వం చేకూరుస్తూనే వచ్చారు. ఇదీ నా కథ. ఇదీ నా నిస్సార జీవిత సారం." అంటూ కన్నీళ్లు తుడుచుకుంది.

"మీకు తారసపడిన ప్రతివ్యక్తీ అంటే?"

"భయపడకండి. నే నెవరితోనూ ప్రేమ కలాపాలు సాగించలేదు. బహుశా అది నా తత్వానికే విరుద్ధమేమో! ప్రతివ్యక్తీ అంటే—నిత్య జీవితంలో తారసిల్లిన ప్రతి వొక్కరూ అని నా తాత్పర్యం."

"మన్నించండి. నేను అపోహపడిన మాట నిజం. నా సంశయ నివృత్తి కోసం అడిగాను."

"సంశయ నివృత్తి దేనికోసం ?"

"చెప్ప మంటారా ?"

"ఊఁ !"

"మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నానుగనుక."

"అలాగా!" అంటూ నవ్వింది.

"తేలికగా తీసుకోవద్దు. హృదయ పూర్వ కంగా చెబుతున్నాను. మీకు కూడా యిష్ట మైతే మనం పెళ్లి చేసుకుందాం."

"శాంతించండి. ఓ గ్లాసు మంచినీళ్లు తాగండి. ఉద్రేకంతో తీసుకునే నిర్ణయాలు ఆరోగ్యకరమైనవి కావు, శాశ్వతమైనవీ కావు."

"మిమ్మల్నెలా నమ్మించాలో నాకు స్ఫురిం చడంలేదు. అడుగడుగునా అపనమ్మకస్తుల్ని యెదుర్కొన్న మీకు నా నిర్ణయం మీద అప నమ్మకం యేర్పడడం సహజమే. కాని మాలతీ,

(45వ పేజీ చూడండి)



'అలా అడుగుతున్నావేం ?'

'చెప్పండి'

'చాలా బాగున్నావు!'

'...నేను నల్లగా లేనూ?'

'అయితేనేం? అందంగా వున్నావు!'

'అందరూ నల్లగా—కాకిలా వున్నానంటారు' ఆమె కళ్లలో నీళ్లు తిరిగాయి.

ఆమె కన్నీళ్లు తుడిచాడు సుందరం. ఆమె కళ్లలో కళ్లు పెట్టి 'అపరంజీ! నీలో అసహ్యించుకోవలసింది ఏముందో నాకర్థం కావడంలేదు. నువ్వు నల్లగా వుంటేనేం? నా కంటికి ఎంతో అందంగా వున్నావు. ఆ నల్ల రంగే నీకు అందం!' అన్నాడు లాలసగా.

అప్పుడే వికసించిన నల్ల కలువలా కలకలలాడింది అపరంజి ముఖం.

సుందరం విసరికొట్టినా విరిగిపోనిఅద్దం—పరమగురువులా నవ్వుతూ ఆ గది గోడమీదనే వేలాడుతోంది.

మరో ప్రేమకథ

(15వ పేజీ తరువాయి)

మనుషులందరూ చెడ్డవాళ్లు కారు. మీరీ నిజాన్ని తెలుసుకోవడం అవసరం."

"మా సంసారాన్ని గురించి చెప్పాను. జుగుప్సాకరమైన కుటుంబం మాది. అయినా నన్ను పెళ్లాడేందుకు మీరు సిద్ధంగా వున్నారా?" నవ్వుతూనే అడిగింది మాలతి.

"మీకు పరిహాసంగా వుంటె నేనేమీ చెయ్యలేను. ఒక్క విషయం మాత్రం నిజం. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీ కుటుంబ వ్యవహారాలు మా పెద్దలకు అవసరమే అయినా—వారిని నేను ఒప్పించగలను. దురదృష్టమేమిటంటే, మీరే నన్ను నమ్మడం లేదు"అన్నాను నిస్పృహగా.

"మన్నించండి మధూ, నన్ను ఆలోచించుకోనివ్వండి"

ఇంతలో శేషాద్రిగారు వచ్చారు. తిరిగి పనిలో నిమగ్నమయ్యాము. సాయంత్రం నాలుగు గంటలకు పనిపూర్తయింది. మాలతీ నేనూ వాన్‌లో యింటికి బయలుదేరాము. ఆమెదిగి వెళ్లబోతుండగా అభిమానాన్ని చంపుకొని 'నాకు మీ యిల్లు చూపించరూ ?' అని అడిగాను. ఆమె కాసేపు తటపటాయించి 'రండి' అన్నది. డ్రైవర్ని వెళ్లిపొమ్మని చెప్పి ఆమెను అనుసరించాను.

నన్నొక గదిలో కూర్చోబెట్టి కాఫీ తెచ్చేందుకు లోపలికి వెళ్లింది మాలతి. ఇంట్లో యెవరూ వున్న అలికిడి లేదు. గోడకు తగిలించి వున్న ఫొటోలను చూస్తూ మాలతి కుటుంబంలోని వ్యక్తుల్ని అంచెనా వేసుకోనారంభించాను.

"ఇవి తీసుకోండి" ప్లేటులో బిస్కెట్లు తెచ్చి బల్లమీద పెట్టింది మాలతి.

"ఇవన్నీ చేస్తారనుకుంటే నేనసలు వచ్చేవాణ్ణి కాదు."

"ఫర్వాలేదు లెండి. ఇంటికివచ్చిన అతిథికి యీ పాటి మర్యాద చెయ్యలేని స్థితిలో లేను" అంది నవ్వుతూ.

"మీతో యేమి మాట్లాడినా చిక్కే!"

"తింటూ వుండండి, కాఫీ తెస్తాను'!అని లోనికి వెళ్లబోయింది.

"మీ నాన్నగారు, పిన్ని..."

"నాన్న బయటికి వెళ్లినట్లుంది. పిన్ని యింట్లో వుంది."

"నేను వచ్చినట్లు తెలిస్తే..."

"గొడవ జరగవచ్చు. అయితే మీ ముందు కాదు లెండి, మీరు వెళ్లాక"అని నవ్వుతూ లోపలికి వెళ్లింది. ఎందుకు వచ్చానా అని బాధ పడ్డాను.

కాసేపట్లో రెండు కప్పుల్లో కాఫీ తీసుకు వచ్చి నాకొకటి అందించి రెండోది తాను తీసుకొని నా కెదురుగా కూర్చుంది మాలతి.

"నేను వచ్చి మీకు ముప్పుతెచ్చి పెట్టాననుకుంటాను ?"

"మీరందుకు విచారించకండి. మీరు రాకపోయినా ఆ ముప్పు నాకు తప్పేదికాదు."

"అంత హృదయంలేని మనిషా పిన్ని ?"

"చూస్తారా ?"

"చూడాలనే వుంది, కాని యీ రోజు కాదులెండి."

"మీ యిల్లెక్కడ ?"

"సుల్తాన్ పురాలో — మసీదు ప్రక్కన."

మాలతి వాళ్ల పిన్నికాబోలు — మాలతిని పిలిచింది యింట్లోనుండి. కాని మాలతి కదలకుండా అలాగే కూర్చొని వుంది.

"మీ పిన్ని పిలుస్తున్నట్లుంది"

"ఔను."

మే 1న జరిగిన ఆంధ్రపత్రిక, విజయవాడ కార్యాలయ సిబ్బంది వజ్రోత్సవ వేడుకల సభలో ఉపన్యసిస్తున్న మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, వేదికపైన వున్నవారు వరుసగా శ్రీయుతులు బాలాంత్రపు రజనీకాంతరావు (ఆకాశవాణి డైరక్టరు), మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, సభాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య.



"నేను వెళ్తా మరి."

"మీ యిష్టం."

"మళ్ళీ ఎప్పుడు కలుస్తారు ?"

"రేపు ఆఫీసులో."

ఆమెవద్ద సెలవు తీసుకొని యింటికి వెళ్ళిపోయాను.

*　　*　　*

కమల్ టాకీస్‌లో 'లేత మనసులు' సినిమా ఆడుతోంది. చాలా బాగుందని ప్రక్కింటి వాళ్ళబ్బాయి ద్వారా తెలుసుకున్న నానిగాడు వాళ్ళమ్మను సినిమాకు తీసుకెళ్ళమని గొడవ చెయ్యడం ఆరంభించాడు. పని తొందరలో వున్న వదిన నాలుగు అంటించింది. ఇంటి కప్పు యెగిరిపోయేలా యేడుపు మొదలెట్టాడు. నేను వాణ్ణి సముదాయించి సినిమాకు తీసుకెళ్తానని నచ్చజెప్పడంతో యేడుపు మానాడు. కమల్ టాకీసు మా ప్రక్కవీధిలోనే గనుక నేను, నాని కాలినడకనే థియేటర్‌కు చేరుకున్నాము. నానిగాడు సినిమా పోష్టర్లు చూస్తున్నాడు. నేను థియేటర్ ఆవరణలో పచార్లు చేస్తున్నాను. అంతలో హఠాత్తుగా మాలతి రిక్షా దిగుతూ కనిపించింది. నన్ను చూడగానే నా వద్దకు వచ్చింది.

"సినిమాకొచ్చారా ?" అని ప్రశ్నించింది. ఔనని తల వూపాను.

"మీరు ?"

"నేనుకూడా."

"ఎవరు బాబాయ్ యీయామె ?" అంటూ ధర్మసందేహాన్ని వెలిబుచ్చాడు అక్కడికి వచ్చిన నానిగాడు.

"మీ పిన్నిరా." అన్నాను నవ్వుతూ.

మాలతి నానిగాణ్ణెత్తుకొని ముద్దాడింది. నేను వెళ్ళి రెండు బాల్కనీ టిక్కెట్లు తెచ్చాను. థియేటర్లోకి వెళ్ళి కూర్చున్నాము.

"నామీద నమ్మకం కుదిరిందా ?" అని అడిగాను "మీమీద నమ్మకం కుదిరిందిగానిమన పెళ్ళి జరుగుతుందన్న నమ్మకమే కుదరలేదు"

"ఎందుకని ?"

"బహుశామీవాళ్ళు అంగీకరించకపోవచ్చు."

"అటువంటి అనుమానాలు పెట్టుకోవద్దు. అన్నట్లు నేను మీ యింటికి వచ్చిన రోజు గొడవ జరిగిందా?"

"జరిగింది. పిన్ని నాన్నతో చెప్పింది. మీరెవరని నాన్న నన్నడిగాడు. అంతా వివరంగా చెప్పాను. ఏమనుకున్నాడో యేమో, మాట్లాడకుండా వూరుకున్నాడు."

సినిమా మొదలయింది. నా దృష్టి తెర మీద లేదు. మెల్లగా మాలతి చేతుల్ని నా చేతుల్లోనికి తీసుకున్నాను. ఆమె అభ్యంతరం చెప్పలేదు.

"మాలతీ !" గొణిగాను.

"ఆఁ !"

"నేనంటే నీ కిష్టమేగదూ !"

ఆమె బదులు చెప్పలేదు. నాపైకి వాలి తన బుగ్గల్ని నా చెంపకానించింది.

"నన్ను నిజంగా పెళ్ళి చేసుకుంటారా ?

"ప్రమాణం చెయ్యనా ?"

"అక్కర్లేదు. మీ మీదనమ్మకముంది."

మూడు గంటల సినిమా మూడు నిముషాల్లో అయిపోయినట్లనిపించింది. మాలతిని రిక్షా యెక్కించి 'గుడ్‌నైట్' చెప్పి నానిగాడితో యింటికి తిరిగి వచ్చాను. మా యిద్దరికీ అన్నం పెట్టింది వదిన. నానిగాడు హుషారుగా సినిమా ఘట్టాలు వర్ణించి చెబుతున్నాడు. వదిన నవ్వుతూ వింటోంది.

"అమ్మా, మనకు పిన్నివుంది తెలుసా ?" హఠాత్తుగా అన్నాడు నాని.

నాకు పచ్చి వెలక్కాయ గొంతులో అడ్డం పడ్డట్లయింది. గుడ్లప్పగించి వాడివేపే చూడసాగాను.

"పిన్నేమిట్రా నీ ముఖం ?" అందివదిన.

"నిజ్జంగా ! సినిమాకి వచ్చింది పిన్ని. బాబాయిని యెంత పిలుస్తున్నా పలకకుండా పిన్ని చేతులు పట్టుకొని కూర్చున్నాడు."

"తరువాత సిగ్గుపడుదువుగాని, భోంచెయ్యి ముందు" కర్కశంగా వినిపించింది వదినకంఠం. ఎలాగో భోజనం ముగించి నా గదిలోనికి వచ్చి లైటార్పివేసి పడుకున్నాను. నానిగాణ్ణి మింగేయాలన్నంత కోపంగా వుంది. వదిన నన్ను యెంత నీచంగా వూహించుకుంటోందో! ఇప్పుడేమిటి చెయ్యడం? ఎలా నచ్చచెప్పడం?

"అప్పుడే పడుకున్నావా!" అంటూ లైటు వేసింది వదిన నాగదిలోనికి వచ్చి. నేను లేచి కూర్చున్నాను.

"నానిగాడు చెప్పింది నిజమేనా ?"

"... ... ..."

"ఎవరా అమ్మాయి ?"

చెప్పాను. వదిన కాసేపు ఆలోచించింది.

"రేపు యింటివద్ద వుంటుందా ఆ అమ్మాయి ?"

"ఉంటుంది. రేపు ఆదివారంగదూ !"

"సరే, నేను రేపు వెళ్ళి విచారించి వస్తాను. మనకు సరిపడే సంబంధమైతే పెళ్ళి చేసుకుందువుగాని." అని లైటార్పి వెళ్ళిపోయింది.

ఆ రాత్రంతా నాకు సరిగా నిద్రపట్టలేదు. వాళ్ళ యింటి వ్యవహారాలు విచారించిన మీదట వదిన యీ పెళ్ళికి వొప్పుకొనకపోతే యేం చెయ్యాలి ? మాలతిలో యెన్నో ఆశలు చిగురింపజేశాను. ఆలోచిస్తూ చాలా ప్రొద్దు పోయేవరకూ మేలుకొనే వున్నాను. ఆలస్యంగా నిద్రపోవడం చేత ప్రొద్దెక్కి నిద్రలేచాను. నేను లేచేసరికి వదిన యింట్లో లేదు. బాత్‌రూం వద్దకు వెళ్ళాను. పంపువద్ద నీళ్ళతో ఆడుకుంటున్న నాని నన్ను చూడగానే బెదిరిపోయి వాళ్ళ నాన్నవద్దకు పరిగెత్తాడు. స్నానచేసి కాఫీ పెట్టుకొని తాగి హాల్లో అన్నయ్య ప్రక్కనే కూర్చున్నాను. అంతలో వదిన వచ్చింది

"మామయ్యకు వుత్తరం వ్రాయండి." అంది అన్నయ్యతో.

"నిన్ననేగదా వ్రాసింది !" ఆశ్చర్యంగా అన్నాడు అన్నయ్య.

"మళ్ళీ వ్రాయండి. మధుకు సంబంధాలేవీ చూడొద్దని వ్రాయండి."

"ఏం? నువ్వు చూశావా ?"

"మీ తమ్ముడే చూసుకున్నాడు లెండి."

అన్నయ్య నావేపు ఆయోమయంగా చూశాడు. సిగ్గుతో తలమున్కలౌతూ నేనక్కణ్ణుండి జారుకున్నాను. వదిన అన్నయ్య ప్రక్కన కూర్చుంది అసలు విషయం చెప్పేందుకు.

వంటింట్లో చెక్కెర డబ్బా మూత తీసేందుకు విశ్వప్రయత్నం చేస్తున్న నాని నన్ను చూడగానే బయటికి పరిగెత్తబోయాడు. నేను వాడికా అవకాశం యివ్వకుండా వాణ్ణెత్తుకొని ముద్దులతో నింపేశాను.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna